# నమ్మిన ప్రజలను నట్టేట ముంచడం మీ నైజం:

- విశాఖపట్నంలో ఒక్కరికై నా ఐటీలో ఉద్యోగం కల్పించారా
- 15 నెలల పాలనలో యధేచ్ఛగా భూదోపిడీ,
- కంచె చేను మేస్తున్న తీరు: కూటమి ప్రభుత్వ భూదోపిడీపై
- మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ధ్వజం.
- విశాఖ ఐటీ హిల్స్ దివంగత నేత వైయస్సార్ స్వప్నం
- ఐటీలో హైదరాబాద్ కు ధీటుగా చేయడమే ఆయన లక్ష్యం
- జగన్మోహన్ రెడ్డి హయాంలోనూ ఆ దిశగానే అడుగులు
- బీచ్ ఐటీ డెస్టినేషన్ లో భాగంగా ఇన్ఫోసిస్, డబ్ల్యూఎన్ ఎస్ ఏర్పాటు
- విశాఖ భూములు అడ్డగోలు కేటాయింపులు
- ఊరూ పేరూ లేని ఉర్సాకు 60 ఎకరాలు
- రూ.3 వేల కోట్ల భూమి కారుచౌకగా కేటాయించిన ప్రభుత్వం
- ఐటీలో ఒక్క ఉద్యోగమూ ఇవ్వని కూటమి ప్రభుత్వం
- ఐటీ హిల్స్ లో రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు
- సత్వా, కపిల్ సంస్థలకు కారుచౌకగా భూములు కేటాయింపు
- తెలంగాణాలో వేలం ద్వారా ఎకరా రూ.50 కోట్లకు కొనుగోలు
- విశాఖలో మాత్రం ఎకరా రూ.50 లక్షలకే అప్పగింత
- ఇది కచ్చితంగా క్విడ్ ప్రో కో ప్రభుత్వం కచ్చితంగా సమాధానం చెప్పాలి
- ప్రభుత్వ భూదోపిడీ పై ప్రజలతో కలిసి పోరాడతాం
- కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం:, జులై 27 :**వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములకు కస్టోడియన్ గా నిలవాల్సింది పోయి, తమకు కావాల్సిన వారికి కూటమి ప్రభుత్వం కారుచౌకగా కట్టబెడుతోందని వైయస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.కంచె చేను మేస్తున్న తరహాలో వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరుపై కచ్చితంగా ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటనపై మాట్లాడుతూ.నాలుగో దఫా సీఎం అయిన చంద్రబాబు హయాంలో సింగపూర్ నుంచి రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడు ల కన్నా.ఇక్కడ దోచుకుని సింగపూర్ లో దాచు కున్నదే ఎక్కువని తేల్చి చెప్పారు.ఇంకా ఆయన ఏమన్నారంటే.పప్పుబెల్లాల్లా ప్రభుత్వ భూము ల కేటాయింపు,గడిచిన 15 నెలలుగా ముఖ్య మంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు మంత్రి లోకేష్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ భూములను తమ మనుష లకు, తమకు నచ్చిన సంస్థలకు పప్పుబెల్లాల్లా కేటాయిస్తున్నారు. తమ అనుయాయులకు ప్రభుత్వ భూములు కేటాయించడం మీద ఉన్న తాపత్రయం ప్రజలకిచ్చిన హామీల అమల్లో లేకుండా పోయింది.జూలై 24న జరిగిన కేబినెట్ భేటీలో విశాఖపట్నంలో అత్యంత విలువైన రూ. 3వేల కోట్ల భూములను కారుచౌకగా తమ కు కావాల్సిన రియల్ ఎస్టేట్ సంస్థలకు కట్టబె ట్టారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విశాఖప ట్నాన్ని ఐటీ కేంద్రంగా హైదరాబాద్ తో ధీటుగా అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ఐటీహిల్స్ లో నగర నడిబొడ్డున విలువైన భూములను వాటికి కేటాయించాలని నిర్ణయించారు. తద్వా రా ప్రముఖ సంస్థలను రాష్ట్రానికి ఆహ్వానించా లన్న ఆలోచన చేశారు. అనంతరం వైయస్సార్సీ పీ ప్రభుత్వ హయాంలో కూడా జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన 2019-24 మధ్యలో బీచ్ ఐటీ డెస్టినేషన్ గా అభివృద్ధి చేసేందుకు ఇన్ఫోసిస్, రాన్ స్టాడ్, డబ్ల్యూఎన్ ఎస్ లాంటి సంస్థలను తీసుకుని వచ్చారు. కోవిడ్ లాంటి క్లిష్ట పరిస్థితులను కూడా అధిగమించి.. వర్క్ ఫ్రమ్ హోం కల్చర్ ప్రపంచ వ్యాప్తంగా నడుస్తున్న దశలో.. దిగ్గజ సంస్థలతో మాట్లాడి విశాఖ కేంద్రంగా వారి కార్యకలాపాలను ప్రారంభించేలా చేశాం. ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన దాదాపు 22 నెలల కాలంలో ఇన్ఫోసిస్ సంస్థ 1000 మందితో ప్రారంభించేలా కృషి చేశాను. మిగిలిన ప్రాంతాల్లో కూడా వివిధ సంస్థల ఏర్పాటు చేసేలా చేసాం.ఐటీలో ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా.గడిచిన 15 నెలలుగా ముఖ్యమంత్రి, ఆయన కుమారుడు విశాఖపట్నంలో ఒక్కరికై నా ఐటీలో ఉద్యోగం కల్పించారా ఏడాది క్రితం టీసీఎస్ వస్తుందని చెప్పారు. ఆరు నెలల క్రితం టీసీఎస్ కు 99 పైసలకే ఎకరా చొప్పున 20 ఎకరాలు కట్టబెట్టారు. టీసీఎస్ ముసుగులో ఈ ఏడాది ఫిబ్రవరి 14న ఇన్ కార్పోరేట్ అయిన ఉర్సా అనే ఊరూ పేరూ లేని కంపెనీకి రూ. 3 వేల కోట్ల ఖరీదు చేసే 60 ఎకరాల భూమిని కారుచౌకగా కట్టబెట్టారు. ఆ సంస్థకు కార్యాల యం లేదు, ఉద్యోగులూ లేరు. సంస్థ టర్నోవరూ లేదు. ఏమీ లేకుండానే గత ఏప్రిల్ లో సుమారు 60 ఎకరాలు కేటాయించారు. అది మర్చిపోక ముందే తాజా కేబినెట్ మీటింగ్ లో మరో మూడు, నాలుగు సంస్థలకు ఎకరా రూ. 30 నుంచి రూ. 40 కోట్లు ఖరీదు చేసే మరో 60 ఎకరాలు భూమిని ఎకరా రూ. 50 లక్షలు, రూ1 కోటి చొప్పున ఐటీ సంస్థలకు కాకుండా రియల్ ఎస్టేట్ సంస్థలకు కేటాయించారు. ఇవి కచ్చితం గా క్విడ్ ప్రో కో కేటాయింపులే: పూణే, బెంగుళూ రు, హైదరాబాద్ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ చేసే సత్వా కంపెనీకి కేటాయించారు. తెలంగాణా ప్రభుత్వం నానక్ రామ్ గూడలో వేలం వేస్తే వందలాది కోట్ల రూపాయలతో వేలంలో భూములను దక్కించుకునే రియల్ ఎస్టేట్ సంస్థలకు ఏ ప్రాతిపదికన కూటిమి ప్రభుత్వం భూములు కేటాయించింది. ఇది కేవలం క్విడ్ ప్రో కో మాత్రమే. వారి నుంచి లంచాలు తీసుకుని భూములు కేటాయించారు. టీసీఎస్ లాంటి సంస్థలకు భూములు కల్పించడంలో కనీసం ఓ అర్థం ఉంది. ఉద్యోగాలు వస్తాయన్న భరోసా అయినా ఉంటుంది. అలా కాకుండా సత్వా, కపిల్ లాంటి రియల్ ఎస్టేట్ సంస్థలకు ఏ విధంగా రూ. 50 లక్షలు, రూ. 1 కోటి ఖరీదు చేసే భూములు కేటాయిస్తారు. ఇందులో కచ్చితంగా చీకటి ఒప్పందం ఉంటుందని భావిస్తున్నాం. కేవలం ముడుపుల కోసమే విశాఖలో అత్యంత ఖరీదైన భూములను మీ అనుయాయులకు, తాబేదార్లకు, అనుచరులకు కట్టబెడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన ప్రభుత్వ మే ఇలా చేయడం అత్యంత దురదృష్టకరం. ఇన్ని భూముల పందేరం చేసిన మీరు 15 నెలల్లో ఒక్క ఉద్యోగ అవకాశం అయినా కల్పించారా.? పైగా స్టీల్ ప్లాంట్ లోనే 5 వేల ఉద్యోగులను తొలగించారు. ఫలానా సంస్థ వచ్చింది, ఉద్యోగాలు ఇచ్చామని చెప్పలేని కూటిమి ప్రభుత్వం.రూ. 5- రూ. 6 వేల కోట్ల ఖరీదు చేసే భూములను ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా కారుచౌకగా కనీసం రూ. 50 కోట్లు ఆదాయం కూడా రాకుండా కట్టబెట్టారు. వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా ఖండిస్తుంది లులూ చీకటి ఒప్పందం లులూ గ్రూపుకు కూడా గతంలో మేం చెప్పాం. నగర సరిహద్దుల్లో భూములు కేటాయిస్తామని చెప్పాం. వాల్లు ఆర్కే బీచ్ దగ్గర కావాలని పట్టుబట్టారు. ఈ రోజు లులూ సంస్థను ముఖ్యమంత్రి ఊరేగిస్తున్నారు. మరోవైపు మలేషియాతో పాటు ఇతర దేశాల్లో ఉన్న లులూ మాల్స్ కార్యకలాపాలు అన్నీ నిలిచిపోతున్న పరిస్థితి. అయినా విశాఖపట్నం, అమరావతిలో భూములు కేటాయిస్తున్నారంటే మీకున్న చీకటి ఒప్పందాలు ఏమిటి ఉత్తరాంధ్రా ప్రజలు మీరు చేస్తున్న భూ పందేరాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా రు. తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటి నీ కప్పిపుచ్చుకోవడానికి మరలా పబ్లిసిటీ స్టంట్ కు తెరతీశారు. ఈశ్వరన్, చంద్రబాబు అవినీతి కవల పిల్లలు: చంద్రబాబు ఎప్పుడు ముఖ్య మంత్రి అయినా సింగపూర్ ను మాత్రం మర్చిపోడు. 1995 నుంచి దాదాపు మూడు దశాబ్దాలుగా సింగపూర్ తో సంబంధం.. ఆయన పెట్టుబడులు, అవినీతి సామ్రాజ్యం అంతా సింగపూర్ లోనే అని చెబుతుంటా రు. యూరో లాటరీ వ్యవహారంలో పట్టుబడిన కోలా కృష్ణమోహన్ గతంలోనే నాకు ఎంపీ సీటు కోసం చంద్రబాబు నాయుడు రూ. 5 కోట్లు నగదు బదిలీ చేయమంటే.. సింగపూర్ లో ఓ అకౌంట్ కు చేశానని స్టేట్ మెంట్ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలోనే రాజకీయంగా అవగాహన ఉన్న ఎవరిని అడిగినా చంద్రబాబు పెట్టుబడులన్నీ సింగపూర్ లోనే అని చెప్తారు. 2014లో మూడోసారి ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి అమరావతి, సింగపూర్ ఒకటే పాట. అమరా వతిని సింగపూర్ చేస్తానని ఇక్కడి రైతులను విమానాలలో సింగపూర్ కూడా తీసుకెళ్లడానికి వందలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. సింగపూర్ మంత్రిని కూడా ఇక్కడికి తీసుకొచ్చా రు. తీరా 2019లో మీరు ఓడిపోయిన తర్వాత.. మీరు కీర్తించిన సింగపూర్ మంత్రి ఈశ్వరన్ ను అవినీతి ఆరోపణలతో ఆయనపై చర్యలు తీసుకున్నారు. ఆ రోజుల్లో సింగపూర్ ఈశ్వరన్, ఆంధ్రా చంద్రబాబు కవలపిల్లల్లా తిరిగారు. అలాంటి ఈశ్వరన్ ను అవినీతి ఆరోపణలతో శిక్షించారు. వాస్తవానికి అతితక్కువ అవినీతి, అత్యంత కఠినమైన అవినీతి నిరోధక చట్టాలు, పారదర్శక పాలన ఉన్న దేశం సింగపూర్.అలాంటి సింగపూర్ ప్రభుత్వంలో మంత్రిగా ఉంటూ అవినీతికి పాల్పడిన ఈశ్వరన్ తో చంద్రబాబుకి సత్సంబంధాలు ఉన్నాయంటే వీరి బంధాన్ని అర్థం చేసుకోవచ్చు. నాలుగు పర్యాయములు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు సింగపూర్ నుంచి ఆంధ్రప్రదేశ్ కి తీసుకొచ్చిన పెట్టుబడులు కన్నా... ఆంధ్రప్రదేశ్ అవినీతి చేసి మీరు దోచుకెళ్లి సింగపూర్ లో పెట్టిన పెట్టుబడులే ఎక్కువ. సింగపూర్ పర్యటన ఈశ్వరన్ తో ములాఖత్ కోసం వెళ్లినట్టుంది. లోకేష్ బ్రాండింగ్ కోసమే సింగపూర్ పర్యటన:

మంత్రి అచ్చెన్నాయుడు ఇటీవల సూపర్ సిక్స్ లో హామీలన్నీ అమలు చేసేశాం..ఒక్క ఆడబిడ్డ నిధి పథకం ఉంది అధి చేయాలంటే ఆంధ్రాని అమ్మేయాలన్నారు. బహుశా మీరు అదే పనిమీద సింగపూర్ వెళ్లారా చంద్రబాబూ.? సింగపూర్ లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమరావతి తప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుర్తుకురాలేదు. చంద్రబాబుకి ఆంధ్రప్రదేశ్ అంటే ఇప్పటికే సేకరించిన 55వేల ఎకరాలు, మరలా సేకరిస్తామంటున్న 60 వేల ఎకరాలు కలిసి 1.20 లక్షల ఎకరాలు, చంద్రబా బునాయుడు రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ అథారిటీ(సీఆర్డీయే), సింగపూర్ అవినీతి మంత్రుల స్నేహాలు తప్ప మరొక్కటి కాదు. 15 నెలల పాలనలో ఎక్కడైనా ఒక్క అభివృద్ధి కార్యక్రమము కూడా లేదు. మా ప్రభుత్వ హాయంలో మొదలైన సంస్థలను ప్రారంభించడం తప్ప ఒక్క కార్యక్రమమూ మీరు చేయలేదు. కేవలం మీ వ్యక్తిగత ప్రతిష్ఠతో పాటు మీ కుమా రుడి బ్రాండింగ్ కోసం తప్ప మీ పర్యటనల వల్ల రాష్ట్రానికి ప్రయోజనం ఏమీలేదు.నాలుగు సార్లు మిమ్నల్ని నమ్మి ఓటేసిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ద్వారా ప్రజల నమ్మకా న్ని నిలబెట్టుకునే ప్రయత్నం ఒక్కసారి కూడా చేయాలన్న తపన మీకు ఎప్పుడూ లేదు. నిత్యం గ్రాఫిక్స్, ప్రచారం, మార్కెటింగ్ తప్ప మరో ఆలోచనే లేదు. ఉట్టికేగలేనమ్మ స్వర్గానికి ఏగినట్లు తయారైంది మీ పరిస్థితి. విశాఖలో వందల కోట్లు ఖరీదు చేసే భూములను కారుచౌకగా రియల్ ఎస్టేట్ గ్రూపులకు కట్టబెట్టే బదులు అమరావతిలో ఎందుకు కేటాయించ డం లేదు. అమరావతిలో పెట్టుబడులు పెట్టమని చెప్పవచ్చు కదా?. అన్ని రకాల వనరులుతో ఉన్న అత్యంత ఖరీదైన విశాఖపట్నాన్ని అప్పనంగా మీకు కావాల్సిన వారికి అప్పగిస్తారు. మీకు లబ్ది చేకూరే కార్యక్రమాలు, మీ రియల్ ఎస్టేట్ వ్యవహారాలు మాత్రం అమరావతిలో చేపడతారు. రాయల సీమ మీకు అస్సలు పట్టనే పట్టదు. సింగపూర్ పర్యటనతో రాష్ట్రానికి ఏం ప్రయోజనం వస్తుందో తెలియడం లేదు కానీ.. అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ మీ పర్యటనలతో సింగపూర్ చంద్రంగా మారిపోయారు. ప్రజలతో కలిసి పోరాటం చేస్తాం:,రాష్ట్రంలో ఉన్న విలువైన ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత కచ్చితంగా ప్రభుత్వానిదే. ఆ భూములకు సంరక్షకులుగా ఉండాల్సిన ప్రభుత్వమే ఈ రకంగా భూ పందేరాలు చేయడం సరికాదు. ప్రభుత్వం కంచె చేను మేసిన తరహాలో వ్యవహరిస్తోంది. చిన్న చిన్న సంస్థలే ఎకరా రూ. 5 నుంచి రూ. 10 కోట్లకు భూములు కొనుక్కుంటుంటే... సత్వా లాంటి పెద్ద రియల్ ఎస్టేట్ సంస్థలకు మాత్రం కారుచౌకగా భూములు కట్టబెడుతున్నారు. ఇదే సత్వా తెలంగాణా ప్రభుత్వ వేలంలో హైదారాబాద్ లో నియోపోలీస్ లో ఎకరా రూ. 50 కోట్లకు కొను గోలు చేసింది. ఏపీకి తెలంగాణాకి ఏంటి ఈ తేడా.? వీటన్నింటికీ కూటమి ప్రభుత్వం కచ్చితంగా ప్రజలకు సమాధానం చెప్పాలి. లేని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రజలతో కలిసి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చే కార్యక్రమం చేస్తుందని గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు

- వైసిపి హయాంలోనే నకిలీ మద్యం విక్రయించారు
- రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 27 :**వైసిపి హయాంలో పది లక్షల కోట్ల అప్పు ఇదే విశాఖ కి వచ్చిన లూలు సంస్థ ను తరిమేశారు అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదిలక్షల కోట్లు పెట్టుబడులు, పది లక్షలు ఉపాధి అవకా శాలు వస్తున్నాయి.హైదరాబాద్ ను ఎలా అభివృద్ధి చెందిందో అలాగే చేస్తున్నాం అని అన్నారు వైసిపి హయాంలోనే నకిలీ మద్యం విక్రయించారని అన్నారు. కూటమి ప్రభుత్వం
అభివృద్ధి సంక్షేమం, రెండు కళ్ళు గా వెళ్తున్నా యి అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం లో పది లక్షల కోట్ల అప్పు టన్నుల కొద్ది చెత్త ఇచ్చి వైసీపీ ప్రభుత్వం వెళ్ళింది అని ఆవేదన వ్యక్తం చేశారు.
రెవెన్యూ సమస్యలు తీర్చేలాఒక మంత్రి వర్గ ఉపసంఘం పని చేస్తోంది.ఒక పాజిటివ్ గవర్నెన్ నడుస్తోంది.భూ సమస్యలు పరిష్కా రానికి కృషి చేస్తున్నాం.రేపు విశాఖ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ సమీక్ష నిర్వహిస్తాం. ప్రజా సమస్యలు పరిష్కరిస్తాను అని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రాధాన్యత ఇస్తోంది.హుద్ హూద్ సమయంలో
చంద్రబాబు గారు చేసిన సేవను విశాఖ ఉత్త రాంధ్ర వాసులు మర్చిపోలేదు అని చెప్పా రు.యన్ డి ఏ కూటమి వచ్చాకా కేంద్ర సహకా రంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారు.భోగాపురం వచ్చే ఏడాది పూర్తి చేస్తాం అని తెలిపారు.
మోదీ ప్రధాని గా సీఎం చంద్ర బాబు ఇద్దరు కలిసి అనకాపల్లి జిల్లా లో అర్సిలర్ మిట్టల్ ఉక్కు పరిశ్రమ తీసుకొస్తున్నారు.లోకేష్ నాయకత్వంలో టి వి ఎస్ , కాంటిజెంట్ తో పాటు మరో రెండు కంపెనీలు వస్తున్నాయి అని అన్నారు పార్టీ కి విధేయులుగా ఉన్న వారికి ఉన్నత పదవులు వచ్చాయి. రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖనే అని అన్నారు . శాసనమండ లి మాజీ సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నాయకులను టీడీపీ సముచిత స్థానం లో ఉంచింది. ఎర్రం నాయు డు, అశోక్ గజపతి రాజు, అయ్యన్న పాత్రుడు, కళావెంకట్రావు, బండారు సత్యనారాయణ మూర్తిలకు ప్రాధాన్యత ఇచ్చారు.యువ నాయకులు రాంమోహన్ నాయుడు కి కేంద్ర మంత్రి ఇచ్చారని కొని యడారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి యన్ డి ఏ అజెండా అని అన్నారు. సమావేశంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి , జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి లోడగల క్రిష్ణ పాల్గొన్నారు.

# 11మందిపై ఓపెన్ డ్రింకింగు కేసులు నమోదు





**జాతరల్లో ను డ్రోన్సును విస్తృతంగా వినియోగించాలి**
**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జులై 27 :**పెదమానాపురం పోలీసు స్టేషను పరిధిలోని సంత శివార్లలో ఓపెన్ డ్రింకింగు చేస్తున్న 11 మందిపై ఓ.డి. కేసులు నమోదు చేసామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,విజయనగరం జిల్లా పెదమానాపురం పోలీసు స్టేషను పరిధిలోని సంత శివార్లలో ఓపెన్ డ్రింకింగు చేస్తున్న వారిపై జూలై 26న పోలీసులు డ్రోన్స్ సహాయంతో రైడ్స్ నిర్వహించి, ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న 11మందిపై పెద మానాపురం పోలీసులు కేసులు నమోదు చేసారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై ఆకస్మికంగా దాడులు నిర్వహించేందుకు డ్రోన్సును విస్తృతం గా వినియోగిస్తున్నా మన్నారు. ఇందులో భాగం గా జూలై 26న సాయంత్రం పెద మానాపురం పోలీసు స్టేషను పరిధిలోని సంత శివార్లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై డ్రోన్స్తో నిఘా ఏర్పాటు చేసామన్నారు. డ్రోన్స్ ప్రయోగించి, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న 11మంది వ్యక్తులను గుర్తించి, వారిని అదుపులోకి తీసుకొన్నామన్నారు. వారిపై ఓపెన్ డ్రింకింగు కేసులను పెద మానాపురం
ఎస్ఐ ఆర్.జయంతి నమోదు చేసారని జిల్లా ఎస్పీ తెలిపారు. నేర నియంత్రణలోను, శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాల నియంత్ర ణకు, ట్రాఫిక్ నియంత్రణకు, జాతరల్లోను డ్రోన్సును విస్తృతంగా వినియోగించాలని,
శివారు ప్రాంతాలపై డ్రోన్స్ ను వినియోగించి, నిఘా పెట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.ఈ దాడుల్లో పెద మానాపురం ఎస్ఐ ఆర్.జయంతి, డ్రోన్ పైలట్ వెంకటేష్, స్టేషను సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకై ప్రభుత్వం కృషి :ఎమ్మెల్యే పల్లా



**గాజువాక:పెన్ పవర్, జూలై 27ద:**ప్రజా సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు.విశాఖ జిల్లా గాజువాక 76వ వార్డు పరిధి రామచంద్ర నగర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని 3 కోట్లతో చేపట్టనున్న మేజర్ గెడ్డ అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వార్డుని మోడల్ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.గెడ్డ ఆధునీకరనతో ఇక్కడి దశాబ్దాలుగా ఉన్న సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు. డంపింగ్ యార్డ్ నుండి ఎదురవుతున్న సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు క్లోజ్ టైప్ డంపింగ్ యార్డ్ నిర్మించనున్నట్లు తెలిపారు.గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వార్డు అధ్యక్ష,కార్యదర్శులు జిత్తుక రాజు,కూన వెంకట్రావు,రమణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి..

- లబ్ధిదారునికి రూ:2,02,199 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**కురుపాం / సాలూరు, పెన్ పవర్, జులై 27:**
పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన రూ:2,02,199 చెక్కును సాలూరు మండలం, మరిపల్లికు చెందిన లబ్ధిదారుడు వేమూరి నరేష్ కు మంత్రి అందజేశారు.

ఈ సందర్భంగా లబ్ధిదారుడు వేమూరి నరేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడీ సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు. ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు.
సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు సకాలంలో ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా కృషి చేస్తుందని మంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి పేదవారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన, వైసీపీ శ్రేణులు





**పెన్ పవర్ హుకుంపేట జూలై 27** హుకుంపేట మండలం గణేరుపుట్టు మెరకచింత అండీభ చీకుమద్దుల, జర్రకొండ పంచాయతీ లలో హుకుంపేట వైస్సార్సీపీ మండల అధ్యక్షులు పాంగి. అనిల్ ఆధ్వర్యంలో– బాబు షూరిటీ –మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు మరియు గ్రామస్తాయి కమిటీ లు ఏర్పాటు,చేసాము అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తాయి అధ్యక్షులు, ప్రధానకార్యదర్శిలు, కార్యదర్శులు, గ్రామస్తులు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది అని. పార్టీ బలోపేతం కోసం ప్రతిఒకరు తమ వంతు కృషి చెయ్యాలి అని అయన అన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చిన సూపర్ సిక్సలు ఎక్కడ జరిగింది అని అయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి, కొంతిలి సర్పంచ్ రేగం. రమేష్ ఉపాధ్యక్షులు కాకరి. వెంకటరావు, అండీభ పంచాయతీ ఎక్స్ ఎంపీటీసీ, లక్ష్మి, జర్రకొండ సర్పంచ్ చిట్టిబాబు మెరకచింత, సూపర్ సర్పంచ్, వెంకట్, గణేరుపుట్టు వైస్ సర్పంచ్ మజ్జి. మాత్యరాజు, మరియు ప్రతి గ్రామంలో ఎన్నుకున్న అధ్యక్షులు, ప్రధానకార్యదర్సులు సెక్రటరీ లు పార్టీ నాయకులు కర్రన్న, కొండబాబు శివాజీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్టీ కమీషన్ చైర్మన్ డి.వి.జి కు ఘన సన్మానం...



**కురుపాం /సాలూరు, పెన్ పవర్, జూలై -27,** పార్వతీపురం మన్యం జిల్లా. సాలూరు మండలం. బాగువలస గ్రామ ప్రజలు స్వగ్రామానికి విచ్చేసిన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకరరావు గారిని,నేటితో ఆయన పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఆదివాసీ సమాజానికి ఆయన అందించిన సేవల్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇంత బాధ్యతాయుతమైన పదవిలో అవకాశం ఇచ్చిన నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి,కొనసాగించి సహకరించిన నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదములు తెలిపారు. సత్కరించిన వారిలో
గ్రామ పెద్దలు మత్స భాస్కరరావు, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్,దాలినాయుడు,గేదెల మోహన్ రావు,తదితరులు ఉన్నారు.

## ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవమ్ ఇస్తున్న చంద్రబాబు.

- సంతోషం వ్యక్తపరిచిన రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్



**చోడవరం పెన్ పవర్ జూలై 27:** ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయటంలోనే కాకుండా అక్కడినాయకులని ప్రోత్సహించటం లో కూడా తెలుగుదేశం ముందుంటుందని విషయం మరో సారి స్పష్టంఅయింది.
ఉత్తరాంధ్ర నుంచి అశోక గజపతిరాజుకు గోవా గవర్నర్ పదవి రావటం, కింజరపు రామ్మోహన్ నాయుడు కి కేంద్ర విమానయన మంత్రిని చేయటం,సామాన్య కుటుంబం నుంచి వొచ్చిన సాధారణ కార్యకర్త కానిశెట్టి అప్పనాయుడును ఎంపీగా చేయటం తెలుగుదేశం పార్టీ కే సాధ్యం, విద్యాసంస్థల స్థాపనకు,ఆలయాలకు వేల ఎకరాలు దారదత్తం చేసిన అశోక్ గజపతిరాజుకి గవర్నర్ పదవి రావటం గర్వకారణం అని నీతి నిజాయతికి నెలవుటద్దం ల ఉన్న ఇతన్ని గత వైసిపి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి మానసిక క్షోబకి గురిచేసింది. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం వొచ్చి ఏడాది పాలనలోనే విశాఖ కి టిసిఎస్, కాగ్నోజెంట్,ఐటి సేజ్, స్టిల్ ప్లాంట్, రైల్వేజోన్,ఇలా ఏడాదిలో ఎన్నో సాధించారు అని ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపైన, ప్రజలపైన చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆదరణ, అభిమానం కి నిదర్శణం అని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్ ఆనందం వ్యక్త పరిచారు

# జిల్లాలో ఎరువుల కొరత లేదు..

- మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్...



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 27 :** జిల్లాలో ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు . ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఎరువుల పంపిణీ పరిస్థితిని పర్యవేక్షణ చేస్తున్నామని, పలు మండలాల్లో రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల లభ్యత, పంపిణీ జరుగుతున్న విధానాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. రైతులు యూరియాను అధిక మొత్తంలో వాడరాదని ఆయన కోరారు, ఇది పంటకు హాని కలిగిస్తుందని ఆయన చెప్పారు. ఎరువులను సముచితంగా ఉపయోగించు కోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. జిల్లాలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల కోసం అనవసరపు ఆందోళన అవసరం లేదని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. జూలై చివరి నాటికి జిల్లాలో దాదాపు 11,327 టన్నుల యూరియా అవసరమవుతుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 12,544 టన్నులు జిల్లాకు సరఫరా అయ్యాయని ఆయన చెప్పారు.
గడచిన ఖరీఫ్-24 సీజన్లో ఇప్పటి వరకు 9,465 టన్నుల యూరియాను వినియోగించారని, జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ 25 సీజన్లో ఇప్పటివరకు 9,557 టన్నుల యూరియా వినియోగించగా, మిగిలినది ఆర్ ఎస్ కె లు, సొసైటీలలో అందుబాటులో ఉందని, ఇటీవల 600 టన్నుల %=జఖీ% కంపెనీ యూరియా జిల్లాకు చేరాయని ఆయన తెలిపారు. జిల్లాకు మరో 3, 4 రోజుల్లో క్రిభ్కో కంపెనీకి చెందిన యూరియా రానుందని, పంటల సాగు నమోదైన మండలాలకు ప్రాధ్యాన్యతా క్రమంలో యూరియాను కేటాయిస్తున్నామనీ, ప్రైవేట్ డీలర్ల వద్ద 966 టన్నులు, సొసైటీలు, రైతు సేవ కేంద్రాల వద్ద 1800 టన్నులు యూరియా, మార్క్ఫెడ్ వద్ద 120 టన్నుల బఫర్ యూరియా నిలువలు ప్రస్తుతం రైతులకు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. రైతులకు రానున్న ఆగష్టు సెప్టెంబర్ నెలల్లో కూడా జిల్లా అవసరాలకు సరిపడా యూరియా రానున్నదని, ముందస్తుగా ఎక్కువ బస్తాలు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు. యూరియా కావాల్సిన రైతులు సొంతముగా విక్రయ కేంద్రాన్ని సందర్శించి, వారి బయోమెట్రిక్, ఆధార్ వివరాలు ఇ - పాస్ లో ఆన్ లైన్ విధానంలో నమోదు చేసి ఎరువుల కొనుగోలు చేయాలని సూచించారు.
మిగతా ఎరువులైన డీఏపీ, పోటాష్, సూపర్ ఫాస్ఫేట్, కాంప్లెక్స్ ఎరువులు సమృద్ధిగా జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఇప్పటి వరకు 245 రైతు సేవ కేంద్రాల ద్వారా 7,235 టన్నులు, 22 సొసైటీల ద్వారా 1,369 టన్నుల యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ చేశామని ఆయన తెలిపారు. యూరియా వినియోగాన్ని తగ్గించటానికి ఇటీవల అనేక ప్రత్యామ్నాయ మార్గాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ద్రవ రూప ఎరువులైన, నానో యూరియా, డీఏపీ ఎరువులను రైతు సేవ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామని అన్నారు. ఎరువులకు సంబంధించి ఏవైనా సూచనలు, మార్గదర్శకాలు, సమాచారం అవసరమైతే జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్కు (7989434766) కాల్ చేయవచ్చని ఆయన తెలిపారు.

## జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్‌ను కలిసిన జనసేన నేత డాక్టర్.వంపూరు గంగులయ్య





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 27:** తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లాలో జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లే గంగారెడ్డి ని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్.వంపూరు గంగులయ్య , ప్రముఖ పసుపు పారిశ్రామిక వేత్త సుజిత రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఆదర్శ పసుపు రైతు తిరుపతి రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో పసుపు సాగును అభివృద్ధి పరచే అవకాశాలపై చర్చ జరిగింది. డాక్టర్ గంగులయ్య మాట్లాడుతూ, “అల్లూరి సీతారామరాజు జిల్లా లో గిరిజన రైతులు సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న పసుపు సంవత్సరానికి సుమారు 50,000 మెట్రిక్ టన్నుల దిగుబడి ఇస్తోంది. రసాయనిక పద్ధతులు లేని ఈ సాగు వల్ల కర్క్యూమిన్ శాతం అధికంగా ఉండే అధిక నాణ్యత గల పసుపు ఉత్పత్తి అవుతోంది” అని పేర్కొన్నారు. ఇలాంటి విలువైన ఉత్పత్తికి సరైన మార్కెట్ మద్దతు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని, ముఖ్యంగా జాతీయ టర్మరిక్ బోర్డు దృష్టిలో పెట్టుకొని స్థానికంగా చిన్నపాటి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభించడంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగవుతాయని అభిప్రాయపడ్డారు. అలాగే, అధిక దిగుబడి సాధించేందుకు అవసరమైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించేందుకు గిరిజన రైతుల కోసం ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహించాల్సిన అవసరం ఉందని డాక్టర్.గంగులయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో సుజిత రెడ్డి కూడా పాల్గొని పసుపు పారిశ్రామిక రంగంలో మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం గిరిజన పసుపు రైతులకు కొత్త ఆశలు నింపిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## విద్యుత్ సంస్కరణ చట్టం విధానం ఉపసంహారించుకోవాలని డిమాండ్ చేసిన సిపిఎం



**చోడవరం పెన్ పవర్ జూలై 27:** వడ్డాది గ్రామంలో ఎస్సీ కాలనీలో విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించుకుంటా అడ్డుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వడ్డాది ఎస్సీ కాలనీలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది సిపిఎం పార్టీ నాయకులు ఎస్ వి నాయుడు పి సాంబశివరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణ చట్టం విధానాలను ఉప సంహారించుకోవాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వ విధానాలు రాష్ట్ర ప్రభుత్వం మరింత వేగవంతం చేయడం ప్రజలకు నష్టం కలిగించే విధంగా అదా నీ స్మార్ట్ మీటర్ను ఇంటికి బిగించడం వలన ప్రజల పైన విపరీతమైన అధిక భారం పడుతుందని అన్నారు స్మార్ట్ మీటర్లు బిగించిన చోట ఇప్పుడున్న కరెంట్ బిల్లు కంటే నాలుగు రెట్లు బిల్లు అదనంగా వస్తుంది పేద ప్రజలు సామాన్య ప్రజలు చిన్న చిన్న పరిశ్రమలు చిన్న షాపులు మెడకు గుదు బండగా తయారవుతుంది ఇప్పటివరకు వ్యాపార సంస్థలకు షాపులకు ఈ స్మార్ట్ మీటర్లు బిగించారని దీనివల్ల విపరీతమైన కరెంట్ బిల్లులు చెల్లించలేకపోతున్నామని అన్నారు ఇప్పుడు ఉన్న కరెంటు మీటర్ను తీసేసి అదాని స్మార్ట్ మీటర్లకు సంబంధించిన కొత్త మీటర్లు బిగించడం అన్యాయమని డిమాండ్ చేశారు స్మార్ట్ మీటర్లకు సెల్ఫోన్ పద్ధతిలో ముందుగా డబ్బులు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాలని ఇంటింటికి వచ్చి రీడింగు తీరని బిల్లులు ఎవరో ఆన్లైన్ లోనే ఆదాని కంపెనీకి రీడింగు చూపిస్తుందని ఆన్లైన్లో బిల్లులు పంపుతుంది సమాధానం కూడా చెప్పే నాధుడు ఉండడు అమౌంట్ అయిపోతుండగా ముందుగానే మెసేజ్ పెడతారు రీఛార్జ్ చేయించుకోవాలని మెసేజ్ చూసుకో పోయిన డబ్బులు లేకపోయినా కరెంట్ ఆగిపోతుందని ఇప్పుడిలాగే 15 రోజులకు ఆగి కట్టే అవకాశం లేకుండా పోతుంది కరెంట్ చార్జీలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాలు యాడాది లోనే 15.485 కోట్లు సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజల పైన భారాలు వేసింది గత వైసిపి ప్రభుత్వం బాటలోనే ఈ ప్రభుత్వం నడుస్తుందని బడా కంపెనీలు లాభాలు ప్రభుత్వం అధినేతలు జోబిలను నింపుకోవడం కోసమే మన పైన విద్యుత్ బిల్లులు ఎక్కువగా వేస్తున్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్రం విద్యుత్ చట్టానికి సంస్కరణలు పూనుకుంది నిబంధనలో మార్చి దేశంలో ప్రతి వినియోగదారుడికి స్మార్ట్ మీటర్ల బిగించాలని రాష్ట్రాలు ఆదేశించింది విద్యుత్ రంగం మొత్తాన్ని ప్రైవేటు సంస్థలకు ధారాతత్వం చేయాలని బిజెపి ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా ఈ ప్రభుత్వ విధానాలు అమలు చేస్తున్నారు కావున అదా నీ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అన్ని ఏరియాల్లో ప్రజలందరికీ చైతన్యవంతం చేసి భవిష్యత్తులో స్మార్ట్ మీటర్లు రాకుండా అడ్డుకోవాలని తీవ్రంగా ఖండిస్తుంది

## స్టాండింగ్ కమిటీ ఎన్నికల అంశాలపై సమీక్ష

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 27 :** జనసేన పార్టీ విశాఖ నగర కార్యాలయంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, ఎమ్మె ల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే రమేష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర చైర్మన్ శివశంకర్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో వివిధ నియోజకవర్గాల ఇంచార్జిలు, జీవీఎంసీ కార్పొరేటర్ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రానున్న స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అదేవిధంగా వివిధ నియోజకవ ర్గాల సంబంధించిన అంశాలపై కూలంకుశంగా మాట్లాడారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు , సిద్ధాంతాలు అనుగుణంగా రాబోయే రోజుల్లో చేపట్టబోయే వివిధ అంశాలపై మరియు పార్టీ సంస్థాగత నిర్మాణం కమిటీలు సంబంధించిన అంశాలను కూడా చర్చించారు .కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జీలు ఉషాకిరణ్, ప్రశాంతి సందీప్, శివ ప్రసాద్ రెడ్డి , జి ఎం సి డిప్యూటీ మేయర్ గోవింద రెడ్డి, జి ఎం సి జనసేన ఫ్లోర్ లీడర్ వసంతలక్ష్మి,కార్పొరేటర్లు బెహరా భాస్కర రావు, నాగరాజు, సాదిక్, ఉషశ్రీ లీలావతి, మేరీ జోన్స్ , సూర్య కుమారీ ఇతర కార్పరేటర్లు పాల్గొన్నారు

## నేడు కలెక్టరేట్ పీజీఆర్ఎస్ కు రెవెన్యూ శాఖ మంత్రి

- కలెక్టర్ తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్న అనగాని సత్యప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జూలై 27 :** కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజి ఆర్ఎస్)కు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ రానున్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తరఫున డి.ఆర్.ఓ. బి.హెచ్. భవానీ శంకర్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు మంత్రి ప్రజలకు అందుబాటులో ఉండి నేరుగా వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గిరిజన సాంప్రదాయ పద్ధతిలో పర్యాటకులకు విడిది సౌకర్యం



● గిరిజన పర్యాటక అభివృద్ధి మేనేజర్ జి. దాసు

**చింతపల్లి పెన్ పవర్ జూలై 27:–** పర్యాటక ప్రాంతాల్లో సాంప్రదాయ పద్ధతిలో వసతి సౌకర్యం కల్పించడంతో పాటు గిరిజనులకు ఆర్థికంగా ప్రోత్సాహం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పర్యాటక శాఖ మేనేజర్ గరికన దాసు అన్నారు. మండలంలో గల పర్యాటక ప్రాంతాలైన లంబసింగి, తాజంగి పంచాయతీలలో పలు గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక ప్రాంతాలైన మారేడుమిల్లి, లంబసింగి, అరకు ప్రాంతాల్లో ట్రైబల్ హోమ్ స్టే పేరిట ప్రాచీన గిరిజన సాంప్రదాయ పద్ధతుల్లో విడిది చేయడానికి ఏర్పాట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కార్యాచరణరూపొందించాయని తెలిపారు. ఇందులో భాగంగా పర్యాటక ప్రాంతాలైన చీకటి మామిడి, రింగుడు మెట్ట, లంబసింగి, బంతి బయలు, భీమనాపల్లి లబ్బంగి తాజంగి రిజర్వాయర్ తాజాగా ఎంపిక చేసిన గ్రామాలలో ఐదు నుండి పది గృహాలను గుర్తించి గృహ యజమానుల ఆసక్తి మేరకు హోం స్టేలుగా మార్పు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గిరిజనుల ఆసక్తి మేరకు విడిది గృహంలో పర్యాటకులకు అన్ని మా మౌలిక సౌకర్యాల కల్పనకు ఒక్కొక్క ఇంటికి రెండు నుండి మూడు లక్షల వ్యయం చేయనున్నట్లు ఆయన తెలిపారు . ఈ వసతి గృహంలో వచ్చే ఆదాయం గృహ యజమానులకు వర్తిస్తుంది అన్నారు. గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి కొంతమేర సహాయ పడాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే మారేడుమిల్లిలో సర్వే పూర్తి అయిందని అరకు లో ఈ సర్వేను సోమ,మంగళవారం లో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యాటక సీజన్ నాటికి ఈ హోం స్టేలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ ఆర్కిటెక్ నిషిత గోయల్, డి ఈ పి. రాము, లంబసింగి రిసార్ట్ మేనేజర్ అప్పలనాయుడు, లంబసింగి, తాజంగి సర్పంచులు కొర్ర శాంతి కుమారి, వంతల మహేశ్వరి, వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ కుర్రా రఘునాథ్, దేపూరి గిరి, నూకరాజు, సరమండ నాగరాజు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎం.వి.ఎస్ ప్రసాద్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 27:**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా గూడెం కొత్తవీధి మండలం దేవరాపల్లి గ్రామంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులతో రాష్ట్ర పార్టీ కార్యదర్శి, మాజీ జి.సి.సి చైర్మన్ ఎం.వి.ఎస్ ప్రసాద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, "ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలవుతున్న ప్రస్తుత దశలో ప్రజలకు ఆ వివరాలు చొచ్చినట్టు తెలియజేయడం కార్యకర్తలు, నాయకుల బాధ్యత. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో మీరు కీలక పాత్ర పోషించాలి," అని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండల కార్యనిర్వహక కార్యదర్శి ప్రసాద్, గ్రామ కమిటీ సహాయ కార్యదర్శి లక్ష్మణరావు, సీనియర్ నాయకులు రాజారావు, రామకృష్ణ పాల్గొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలపడేలా చర్యలు తీసుకోవాలని మరియు ప్రజలలో విశ్వాసం పెరిగేలా కార్యకలాపాలు నిర్వహించాలని నాయకులకు సూచించారు.

## లోతేరు సచివాల సిబ్బందికి ఘన సన్మానం.



**పెన్ పవర్, జూలై 27:**అల్లూరి జిల్లా అరకులోయ మండలం లోతేరు గ్రామపంచాయతీ సచివాలయం సిబ్బందికి ఆదివారం గ్రామస్తులు ఘన సన్మానం నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. సర్పంచ్ గుబాయి కళావతి ఆధ్వర్యంలో లోతేరు గ్రామపంచాయతీ ప్రజలు సచివాలయం సిబ్బందికి ఆదివారం వీడ్కోలు సభ నిర్వహించారు. సర్పంచ్ గుబాయి కళావతి పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్స్, గ్రామ ప్రజల సమక్షంలో సచివాలయ సిబ్బందికి పూల బొకేలు ఇచ్చి, దుస్సాలువలతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు మరింత సేవలు అందించాలని మనం చేస్తున్న వృత్తి ఇష్టంగా చేయాలని దృఢ సంకల్పంతో ప్రజలకు మమేకమై, బదిలీపై ఎక్కడ వెళ్ళినా ప్రజలకు సేవచేసి, ఎక్కడ పనిచేసిన మంచి పేరు తెచ్చుకొవాలనీ, ప్రజల శ్రేయస్సు కోసం పని చేయాలని సర్పంచ్ కలావతి గ్రామస్తులు ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గోపీనాథ్,సచివాలయ సిబ్బంది వార్డ్ నెంబర్ రోస్య , నాగేష్, రామ్మూర్తి, పంచాయతీ ప్రజలు పట్టాసి కొండలరావు, పాంగి కోగేశ్వరరావు , గుబాయి త్రినాథ్ స్వామి, మోహన్, భీమ,అప్పలరాజు వార్డు మెంబర్స్, గ్రామ పెద్దలు, ప్రజలు, పిసా కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్రకు పెద్దపీట వేయడం



● ఉత్తరాంధ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం.
● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 27 :**ఉత్తరాంధ్రకు సరైన గుర్తింపు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెనుకబడిన ఉత్తరాంధ్రకు పెద్దపీట వేయడం జరిగింది. మన్యం ప్రాంతంలో మారుమూల ప్రాంతాలలో కూడా రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగింది. ఉత్తరాంధ్రలో రాజకీ యంగా నాయకులకు సరియైన గుర్తింపునిచ్చి సముచిత స్థానం కల్పించడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వ బానిస సంకెళ్ల నుంచి స్వేచ్ఛ ప్రజా పాలనకు బాటలు వేయడం జరిగింది.
విశాఖ కేంద్రంగా ఐ టి హబ్, మరెన్నో కొత్త పరిశ్రమలను ఆహ్వానించి ఉత్తరాంధ్ర యువత కు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభు త్వం ముందుకు సాగుతుంది. గత పాలకులు ఉత్తరాంధ్రను అభివృద్ధి కాకుండా, ఉత్తరాంధ్రలో ఉన్న వనరులను దోచుకొని ఉత్తరాంధ్రకు వైసిపి తీరని అన్యాయం చేసింది. ఉత్తరాంధ్రను తమ సొంత జాగీరుగా సాయి రెడ్డి, వైవి సుబ్బారెడ్డి వంటి సామంత రాజులను దిగుమతి చేసి ఉత్తరాంధ్ర నాయకులకు వైసీపీ చిన్న చూపు చూసింది. కానీ కూటమి ప్రభుత్వంలో అశోక్ గజపతిరాజు ని గోవా గవర్నర్ గా, రామ్మోహన్ నాయుడుని కేంద్ర మంత్రిగా, పల్లా శ్రీనివాస్ ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉత్తరాం ధ్ర నాయకులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. గతంలో ఆంధ్ర యూనివర్సిటీ కి బానిసత్వం చేయడానికి పాద సేవకు వచ్చిన వైసిపి నాయకులు నేటి ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛగా సమస్యలపై చర్చించేం దుకు వస్తున్నారు. రానున్న కాలంలో ఉత్తరాం ధ్రకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుంది. ఉత్తరాంధ్ర పై వైసీపీ ది సవతి తల్లి ప్రేమ అయి తే, కూటమి పార్టీలు కన్నతల్లిలా ఆదరిస్తున్నాయి. ఉత్తరాంధ్రలో గతంలో హుదూద్,తిత్లి వంటి తుఫానులతో అతలాకుతలమైతే చంద్రబాబు గారు ఎంతో పట్టుదలతో ఒక రూపం తీసుకుని వచ్చారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, విశాఖ మెట్రో, కేంద్రీయ విద్యాసంస్థలు కోస్టల్ కారిడార్ వంటివి శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.
ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్రను మరింత ముందుకు తీసుకుని వెళ్తాం.

# చింతపల్లి లో నృత్య కళాకారులకు ఐడెంటి కార్డులు పంపిణీ





**చింతపల్లి పెన్ పవర్ జూలై 27:–** అల్లూరి జిల్లా నృత్య కళాకారుల సంఘంఆధ్వర్యంలో జిల్లా కళాకారుల యూనియన్ సభ్యులందరూ సభ్యులందరూ ఈరోజు ఆదివారం నాడు చింతపల్లి మార్కెట్ యార్డ్ నందు కళాశాల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాకారుల బృందం నాయకులు జిల్లా అధ్యక్షులు సీనియర్ కొరియోగ్రాఫర్ మాస్టర్ భరత్ పాల్గొని కుటుంబ సభ్యులతో మమేకమై కొన్ని ముఖ్యమైన విషయాలు మాట్లాడుతూ కుటుంబం కోసంమాట్లాడుతూ కుటుంబంలో అందరూ కూడా కలిసిమెలిసి మమేకమై యూనియన్ నిర్ణయాన్ని కట్టుబాటుతో ఉండాలని లేనియెడల యూనియన్ కుటుంబ సభ్యులు అటువంటి వారిపై సభ్యులు తగు చర్యలు తీసుకోబడతాయని, అలాగే ముఖ్యంగా అల్లూరి జిల్లా కళాకారుల యూనియన్ సభ్యుల యొక్క ముఖ్య సభ్యుల యొక్క నిర్ణయాలు తీసుకోకుండా మన వాళ్ళ ఇతర ప్రదేశాల నుంచి వచ్చి ప్రోగ్రామ్స్ చేసిన వాళ్లకు వాళ్లపై తగు చర్యలు తీసుకోబడునని సమావేశ యొక్క సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది అంతేకాకుండా అన్నిటికంట ముఖ్యంగాఅల్లూరి జిల్లాలో ఉన్న ప్రతి కళాకారుల కుటుంబ సభ్యులకు రెండు లక్షల ఇన్సూరెన్స్ కళాకారుల ప్రతి ఒక్క కుటుంబ సభ్యుల సహకారాలతో ప్రతి ఒక్క కళాకారులకి రెండు లక్షలు హెల్త్ ఇన్సూరెన్స్ ఇచ్చుటకు నిర్ణయించడం జరిగింది అలాగే గౌరవ అధ్యక్షులు భారత్ చేతుల మీదుగా ఐడి కార్డులు డిస్ట్రిబ్యూషన్ జరిగింది యొక్క కార్యక్రమంలో గౌరవ ప్రెసిడెంట్ అశ్విన్ వైస్ ప్రెసిడెంట్ రాము వర్కింగ్ ప్రెసిడెంట్ మోరి రవి కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది

# పదిమంది పిఎసిఎస్ చైర్మన్ లకు ఘనంగాప్రమాణస్వీకారలు రాష్ట్ర హోం మంత్రి అనిత ఎంపీ సీఎం రమేష్ ల ఆధ్వర్యంలో



**పాయకరావుపేట,పెన్ పవర్, జూలై 28:** రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత మరియు అనకాపల్లి పార్లమెంటు సభ్యులు ఎంపీ సీఎం రమేష్ ల ఆధ్వర్యంలో ఘనంగా పదిమంది పిఎసిఎస్ చైర్మన్ లకు సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు వారికి
10 మంది పిఎసిఎస్ చైర్మన్లకుశు భాకాంక్షలు తెలిపారు అదే విధంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు ఎన్నో ఇబ్బందులు పడ్డామని ఎన్డియే కూటమి ప్రభుత్వంలో కష్టపడిన వారికి నామినేటేడ్ పదవులు వచ్చాయన్నారు. పని చేసిన కార్యకర్తకు ఖచ్చితంగా గుర్తింపు ఉంటుంది. ఒకప్పుడు వ్యవసాయం అంటే రైతులకు కష్టంగా ఉండేది.
ఇప్పుడు ఎన్డియే ప్రభుత్వంలో రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అతి తక్కువ వడ్డీలతో రైతులకు రుణాలు ఇస్తున్నాం. విత్తనాలు,ఎరువులు కూడా రైతులకు పంపిణీ చేస్తున్నాం. ఆర్గానిక్ వ్యవసాయం చేసే రైతుల సంఖ్య కూడా పెరుగుతుంది. రాజకీయాల్లో యువతకు అధిక ప్రాదాన్యత ఇస్తున్నాం. సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు. గత ప్రభుత్వంలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2029 నాటికి పాయకరావుపేటలో స్టీల్ ఫ్లాంట్ రన్నింగ్ లోకి వస్తుంది. పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నాం. సీఎం చంద్రబాబు పెట్టుబడులు కోసం సింగపూర్ వెళ్ళారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడతున్నారు. ఇప్పుడు ఎవ్వరిని అక్రమంగా అరెస్ట్ లు చేయడం లేదు. చంద్రబాబు పర్యటిస్తే,పరదాలు కట్టడం లేదు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నామని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## కూటమి సమన్వయ కమిటీల ఏర్పాటు అవసరం

మధుకర్‌జి కి బోండ్ల చిరంజీవి వినతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 27:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కూటమి సమన్వయ కమిటీల ఏర్పాటు అవసరమని బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుకర్ జీకి బీజేపీ నేత బోండ్ల చిరంజీవి విజ్ఞప్తి చేశారు. ఆయన మధుకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఈ మేరకు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, "మా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సూచించినట్టుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిగా పోటీ చేయాలని బీజేపీ సిద్ధంగా ఉంది. గత ఎన్నికల్లో మేము పోటీ చేసిన ఎంపిటిసి, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలను మళ్లీ కోరే ఆలోచన ఉన్నప్పటికీ, కూటమి వ్యూహంలో భాగంగా కొన్ని స్థానాల్లో సమన్వయం అవసరం అవుతుంది," అని అన్నారు. "ప్రస్తుతం గిరిజన గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో 60 శాతం అభివృద్ధి జరుగుతోంది. రాష్ట్ర పథకాలతో 40 శాతం అభివృద్ధి చోటు చేసుకుంటోంది. అయినప్పటికీ స్థానిక సంస్థలపై అధికారం లేకపోవడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిగా చేరడం లేదు. అందువల్ల స్థానిక స్థాయిలో కూడా అధికార మార్పు అవసరం. కూటమిగా గెలిచి స్థానిక సంస్థల్లో అధికారంలోకి రావాలంటే సమన్వయ కమిటీల ఏర్పాటు అత్యంత అవసరం," అని ఆయన తెలిపారు. "ఈ విషయాలను పార్టీ రాష్ట్ర నాయకత్వానికి తెలిపాను. సమన్వయంతో కూడిన వ్యవస్థ ఏర్పాటయితే కూటమికి విజయావకాశాలు మెరుగవుతాయని నా అభిప్రాయం," అని చిరంజీవి పేర్కొన్నారు.ద

# గిరిజన రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలి

జిల్లా పరిషత్ సమావేశంలో జడ్పీటీసి పోతురాజు బాలయ్య





**చింతపల్లి పెన్ పవర్ జూలై 27:–** విశాఖపట్నంలో జరిగిన ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ మూడవ స్థాయి సంఘం అయిన వ్యవసాయ స్థాయి సంఘం సమావేశం లో గిరిజన రైతుల సమస్యల పై గళం విప్పిన చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ముఖ్యం గా గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు వ్యవసాయం మీదనే ఆధారపడిన జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే రాయితీ విత్తనాలు ఎరువులు అరకొరగా రావడం వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం వరి విత్తనాలు అరకొరగా రావడం వలన రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికారులు రాజమా విత్తనాలు పూర్తి స్థాయిలో రైతులందరికీ అందేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భం గా ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేస్తూ చింతపల్లి, గూడెం కొత్తవీధీ మండలాల లో రాజమా పండించే విస్తీర్ణం ఎక్కువగా ఉందనీ దానికి సరిపడా విత్తనాలు అందక రైతులు చాలా నష్ట పోతున్నారు అని అన్నారు. ఈ సంవత్సరం అయినా గతంలో పంపిణీ చేసిన విత్తనాల కంటే ఎక్కువ విత్తనాలు సరఫరా కు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి రైతులు లందరికీ రాజ్మా విత్తనాలు అందిస్తామని హామీ ఇచ్చారు. నాణ్యమైనా విత్తనాలు సరఫరా చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అన్నారు. మినుములు,పెసలు ఉలవ విత్తనాలు కూడా రాయితీ పై అందించాలని కోరారు. అలాగే మొక్కలు నాటడానికి గిరిజన రైతులు ఆసక్తి చూపుతున్నారు. దానికి అనుగునంగా ఉద్యాన శాఖ అధికారులు ఫారెస్టు అధికారులు మొక్కలు సరఫరా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సంవత్సరం ఫారెస్ట్ అధికారులు పెంచిన నర్సరీలలో మొక్కలు హాట్ కేక్ లా ఎగిరి పోయాయి అన్నారు. దీనిబట్టి మొక్కలు పెంచడానికి రైతులు ఎంత ఆసక్తిగా ఉన్నారనడాని ఇదే నిదర్శనం అన్నారు. అధికారులు ఇప్పటి నుండే తగు ప్రణాళికలు తయారు చేసుకొనీ వచ్చే సంవత్సరం లో పెద్ద ఎత్తున మొక్కలు సరఫరా కు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనివలన అడవులు పెరిగి పర్యావరణం కాపాడగలిగినవారమైతామనీ అన్నారు. ఈసమావేశంలో మూడవ స్థాయి సంఘం అధ్యక్షుడు గిరిబాబు, సభ్యులు దొండా రాంబాబు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జె రాళ్లగడ్డ గ్రామంలో భారీ వర్షానికి కూలిన ఇల్లు గోడ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షలకు జర్రెల పంచాయతీ పరిధిలోని జే.రాళ్లగడ్డ గ్రామంలో లోత బాలయ్య అనే గిరిజనుడికి చెందిన రేకుల ఇల్లు గోడ ఆదివారం సాయంత్రం కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికలు తెలిపారు. ఆశ్రయం కోల్పోయిన తమ కుటుంబాన్ని ప్రభుత్వ అధికారులే గుర్తించి ఆదుకోవాలని బాధితుడు బాలయ్య కోరుతున్నారు.

# అందరికీ ఉన్నత విద్య





**గాజువాక: పెన్ పవర్ జూలై 27** బీసీ రోడ్డు గాజువాక కాకతీయ గేట్ వద్ద ఝాన్సీ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో అందరికీ ఉన్నత విద్య అందించాలని సంకల్పముతో విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు ఝాన్సీ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వానపల్లి శ్రీనివాస రావు అధ్యక్షతన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక సర్కిల్ ఇన్స్పెక్టర్ పార్థసారథి, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు,65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు,వైయస్సార్ సీనియర్ నాయకులు మాజీ వరాహా నరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దొడ్డి రమణ,టిడిపి నాయకుడు పప్పు రాజా రావు, డాక్టర్ కె.వి.ఎస్ కళ్యాణ్ సింహగిరి హాస్పిటల్, ప్రముఖ న్యాయవాది పెంటకోట నాగేశ్వరరావు, 65వ వార్డు అధ్యక్షుడు రెడ్డి వాసు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు వారి చేతుల మీదుగా పుస్తకాలు బ్యాగులు ఉచితంగా అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉన్నత విద్య విద్యార్థులకు ఎంత అవసరమని దీనివల్ల సమాజానికి ఉపయోగం, వాళ్లకి గౌరవ మర్యాదలు లభిస్తుంది అన్నారు. గత 14 సంవత్సరాలుగా ఎంతో మందికి ఉన్నత విద్యను అందించడంలో సహకారం అందిస్తున్నారు ఎంతమందికి మంచి స్థానంలో ఉన్నారని అని అన్నారు సంస్థ ఫౌండర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు 9500 మంది విద్యార్థులకు మా సంస్థ ద్వారా ఉన్నత చదువులు చదివించమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కుమార్, ఝాన్సీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ ఆవరణలో శ్రమధానంతో చెత్తాచెదారం తొలగింపు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా పంచాయతీ పరిధిలోని ఏబులం గ్రామ బస్ షెల్టర్ పరిసర ప్రాంతాల్లో కొంతకాలంగా చెత్తాచెదారం, పిచ్చి తుప్పలు గడ్డి, పేరుకుపోయి అసౌకర్యాన్ని కలిగించేస్తున్నదని గమనించిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు పేసా కమిటీ సభ్యులు గబులంగి గణేష్ , తక్షణమే ప్రజలతో కలిసి శ్రమధానం చేపట్టారు.బస్ షెల్టర్ ప్రాంగణంతో పాటు, కాంప్లెక్స్ ఆవరణలో పేరుకున్న చెత్తను గ్రామస్తుల సహకారంతో పూర్తిగా శుభ్రం చేశారు. వర్షాకాలంలో ప్రజలు బస్సుల కోసం నిరీక్షించే స్థలమైతే, చెత్తతో నిండిపోయి తీవ్రమైన అసౌకర్యాన్ని కలిగించడంతో, సమస్యను స్వయంగా పరిశీలించి పరిష్కరించారు.ఈ శ్రమధాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు వీరభద్రరావు, రామచంద్రరావు, తిరుపతి, రాజు, బాబురావు తదితరులు పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. గ్రామస్థుల సంఘీభావంతో ఈ కార్యక్రమం విజయవంతమై, స్వచ్ఛ గ్రామ లక్ష్య సాధనలో కీలక ముందడుగైంది."ప్రతి ఒక్కరు తమ గ్రామం శుభ్రంగా ఉండేందుకు చొరవ చూపాలి. ఇది సామూహిక బాధ్యత" అని గబులంగి గణేష్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## హామీలు విస్మరించడం తో చంద్ర బాబు పై ప్రజలు ఆగ్రహం

● ఏడాది లోనే కూటమి ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత కె.కె రాజు





**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జులై 27.** :విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వార్డు స్థాయి లో 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' అనే కార్యక్రమం 46వ వార్డు శాంతినగర్ నూతన ఫంక్షన్ హాల్ లో వార్డు అధ్యక్షుడు బలిరెడ్డి గోవింద్, ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజ కవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ వార్డ్ కార్పొరేటర్ కట్టమూరీ సతీష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఇప్పుడు హామీలు అమలు చేయకుండా,ప్రజలకు చంద్రబాబు చేస్తున్న మోసాలను, రెడ్ బుక్ రాజ్యాంగా అరాచకలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య పరచాలని కార్యకర్తలకు పిలుపుని చ్చారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన పథకాలు అమలుచేసి ప్రజలకు సంక్షేమం అంటే ఏమిటో చేసి చూపించారు అని అన్నారు.


చంద్రబాబు ఏడాది కాలంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని తెలిపారు , సూపర్ సిక్స్, బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీలి అంటూ ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని పథకాలు అమలు చేయకుండా పేదల జీవితా లు తో ఆడుకుంటున్నారు అని తెలిపారు..

చంద్ర బాబు నాయుడు ఎప్పుడూ అధికారం లోకి వచ్చిన ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు...

అనంతరం 2024 ఎన్నికల్లో కూటమి నాయ కులు ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలను, చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు స్క్రీన్ మీద వీడియో రూపంలో వివరించి , కూటమి ప్రభుత్వము అమలకాని హామీలు ఇచ్చిన బాబు షూరిటీ – మోసం గ్యారంటీ పేరుతో ఉన్న కరపత్రాన్ని పార్టీ నాయకులు తో కలిసి ఆవిష్కరించారు

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు, సేనాపతి అప్పారావు, పామేటి బాబ్జి మరియు దూది నర్సింగరావు, కొరువాడ చిన్న లావణ్య, బొట్ట రాజు, శ్రీను, ఈశ్వర రావు, రామారావు, కోట రామారావు, సీతయ్యరెడ్డి, అప్పిరెడ్డి, జి.అప్పారావు, దుర్గాభవాని, ఎం.వి రమణ, గ్రామ సభ్యులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, బూత్ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వై గొంది పల్లి గ్రామంలో డస్ట్ బిన్లు పంపిణీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీ వై గొందిపల్లి గ్రామంలో చెత్త సేకరణలో భాగంగా స్థానిక ఉపసర్పంచ్ కొర్ర రాంబాబు ఆధ్వర్యంలో డస్ట్ బీన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు, పరిసరాల పరిశుభ్రత కు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ ఉండాలని వివరించారు. అలాగే వర్షాకాలం కనుక ప్రజలు ఆరోగ్యం పట్ల మెలుకువగా ఉండాలని సూచించారు.

## పదిమంది పిఎసిఎస్ చైర్మన్ లకు ఘనంగాప్రమాణస్వీకారలు







● రాష్ట్ర హెూం మంత్రి అనిత ఎంపీ సీఎం రమేష్ ల ఆధ్వర్యంలో

**పాయకరావుపేట,పెన్ పవర్, జూలై 28:** రాష్ట్ర హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత మరియు అనకాపల్లి పార్లమెంటు సభ్యులు ఎంపీ సీఎం రమేష్ ల ఆధ్వర్యంలో ఘనంగా పదిమంది పిఎసిఎస్ చైర్మన్ లకు సన్మాన మహెూత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు వారికి

10 మంది పిఎసిఎస్ చైర్మన్లకుశుభాకాంక్షలు తెలిపారు అదే విధంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు ఎన్నో ఇబ్బందులు పడ్డామని ఎన్డియే కూటమి ప్రభుత్వంలో కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు వచ్చాయన్నారు.పని చేసిన కార్యకర్తకు ఖచ్చితంగా గుర్తింపు ఉంటుంది.ఒకప్పుడు వ్యవసాయం అంటే రైతులకు కష్టంగా ఉండేది.

ఇప్పుడు ఎన్డియే ప్రభుత్వంలో రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం.అతి తక్కువ వడ్డీలతో రైతులకు రుణాలు ఇస్తున్నాం.విత్తనాలు,ఎరువులు కూడా రైతులకు పంపిణీ చేస్తున్నాం.ఆర్గానిక్ వ్యవసాయం చేసే రైతుల సంఖ్య కూడా పెరుగుతుంది.రాజకీయాల్లో యువతకు అధిక ప్రాదాన్యత ఇస్తున్నాం.సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు.గత ప్రభుత్వంలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు.2029 నాటికి పాయకరావుపేటలో స్టీల్ ఫ్లాంట్ రన్నింగ్ లోకి వస్తుంది.పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు రానున్నాయి.ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నాం.సీఎం చంద్రబాబు పెట్టుబడులు కోసం సింగపూర్ వెళ్ళారు.సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడతున్నారు.ఇప్పుడు ఎవ్వరిని అక్రమంగా అరెస్ట్ లు చేయడం లేదు.చంద్రబాబు పర్యటిస్తే,పరదాలు కట్టడం లేదు.ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నామని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ...



**కురుపాం, పెన్ పవర్, జూలై -27.** కురుపాం నియోజక వర్గం గుమ్మ లక్ష్మీపురం మండలం లోని గోయపాక, జియ్యమ్మ వలస మండలం బిత్రపాడు గ్రామాల్లో ఈ మధ్య కాలంలో మరణించిన బాధిత కుటుంబాలను మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీ వాణీ ఆదివారం పరామర్శ చేశారు. మృతి కి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలా అండగా ఉంటానని బరోసా నిచ్చారు. ఈ పరామర్శ లో మండల కన్వీనర్, సర్పంచ్ లు ఎంపీటీసీ లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి మహెూత్సవం

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 27 :** డాబా గార్డెన్స్ ,కనకల వీధి వద్ద శ్రీ శ్రీ శ్రీ మరిడి మాంబ అమ్మవారి మహెూత్సవం లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డాన్స్ బేబీ షో కార్యక్రమాన్ని కాసేపు అభిమానులు తో కలిసి తిలకించా రు .అనంతరం అమ్మవారి పండగ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా బహుమతులు అందజేశారు.చివరిగా ఎమ్మెల్యే కి శాలువా వేసి , అమ్మవారి చిత్రపటం అంద జేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవం లో పాల్గొనే అవకాశం కల్పించిన కమిటీ సభ్యుల కు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## అమ్మా నాన్న అనాధాశ్రయం లో కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ జన్మదిన వేడుక



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 27:** 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ జన్మదిన వేడుక ఆరిలోవ లో గల అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ వృద్ధుల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ దంపతులు ఆశ్రమంలో వారి మధ్య కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు పండ్లు బిస్కెట్లు స్వీట్స్,బ్రెడ్ మొదలైనవి పంపిణీ చేశారు.వృద్ధుల మధ్య తన జన్మదిన వేడుక జరుపుకోవడం ఆనందాన్నిచ్చిందని వారీ ఆశీస్సులు అందించడం సంతోషాన్ని కలిగించిందని ఆమె తెలిపారు.కార్యక్రమంలో దారపాలెం అసోసియేషన్ సభ్యులు చంద్రమౌళి వర్మ రాజు. మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు వడిసెలశ్రీను ఆనందరావు కళ్యాణి.కేశవరావు,రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ఎమ్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలో ప్రారంభం





**గాజువాక: పెన్ పవర్, జూలై 27:** విశాఖ జిల్లా,గాజువాక నియోజకవర్గం,75వ వార్డ్ ఉక్కు నిర్వాసితుల క్రీడా మైదానంలో పెదగంట్యాడ శెట్టి బలిజ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్పీఎమ్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్- 4 టోర్నమెంట్ ను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు మరింతగా ఉపయోగపడేలా క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. నేటి యువత క్రీడలపై ఎక్కువగా మక్కువ చూపాలన్నారు.నిర్వాసిత కోలనీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా కాసేపు బ్యాట్ పట్టుకొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు,జిల్లా తెలుగు యువత ప్రధానకార్యదర్శి మొల్లి పెంటిరాజు,జిల్లా నాయకుడు పులి రమణారెడ్డి,జనసేన నాయకుడు కోన చిన అప్పారావు,వార్డ్ అధ్యక్ష,కార్యదర్శులు లు నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య,క్లస్టర్ ఇంచార్జి ఉరుకూటి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ- గ్రామస్థాయిలో కూడా సక్సెస్ చేద్దాం

వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు

జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి నుంచి మంచి స్పందన వచ్చింది

ఆగష్టు నెలాఖరికల్లా గ్రామస్థాయిలో పార్టీ కమిటీల నిర్మాణం పూర్తిచేయాలి

మండల స్థాయి నాయకులు క్రియాశీలకంగా పనిచేయాలి

మనమంతా సమిష్టిగా, సమన్వయంతో పనిచేసి వైయస్ఆర్‌సీపీని బలోపేతం చేద్దాం

వైయస్ఆర్‌సీపీ నగర, మున్సిపల్ క్లస్టర్, మండల పార్టీ అధ్యక్షులతో సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్



**తాడేపల్లి: పెన్ పవర్, జూలై 27.** బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ–కార్యక్రమం జిల్లా, మండల స్థాయిలో గ్రాండ్ సక్సెస్ అయ్యిందని, గ్రామస్థాయిలో కూడా సక్సెస్ చేద్దామని వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వైయస్ఆర్‌సీపీ నగర, మున్సిపల్ క్లస్టర్, మండల పార్టీ అధ్యక్షులతో సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

**సజ్జల రామకృష్ణారెడ్డి ఏమన్నారంటే...**

బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ (రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో%ౌ%, చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ) కార్యక్రమం మండల స్థాయిలో కూడా గ్రాండ్ సక్సెస్ అయింది, ఇప్పుడు గ్రామాల్లోకి వెళుతున్నాం. మన నాయకుడు జగన్ గారు తన పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలుచేసి, చక్కటి పాలన అందించారు, కానీ కూటమి ప్రభుత్వం అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి పొలిటికల్ అడ్మినిస్ట్రేషన్ సాగిస్తుంది. మనం ప్రజల పక్షాన నిలుచున్నాం, ప్రజల్లో వైయస్ఆర్‌సీపీ అంటే ఒక నమ్మకం, భరోసా కల్పించాం. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకుంది, జగన్ గారు ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ క్షేత్రస్థాయిలోకి వెళుతున్నారు.

మండల స్థాయి నుంచి గ్రామస్థాయిలోకి మనం వెళుతున్నాం కాబట్టి మనం క్రియాశీలకంగా ఉండాలి. పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టాలి, సోషల్ మీడియాను ఉపయోగించుకుంటూ మన వాణిని బలంగా వినిపిద్దాం. ప్రజలను చైతన్యపరుద్దాం. కూటమి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ ఫేక్‌న్యూస్ ఫ్యాక్టరీలు నడుపుతున్నారు. దానిని బలంగా తిప్పికొడదాం.

మండల స్థాయిలో పార్టీ కమిటీల నిర్మాణంలో అవసరమైతే మరింత మందిని నియమించుకునే వెసులుబాటు కల్పించాం, మండల పార్టీ అధ్యక్షులు క్రియాశీలకంగా పనిచేయాలి. నిర్ణీత కాలపరిమితిలోగా గ్రామాల్లో కూడా బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం పూర్తికావాలి. మన కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన వస్తుంది. నియోజకవర్గ సమన్వయకర్తలు సమన్వయం చేసుకుని ముందుకు వెళ్ళాలి. మండల, గ్రామ స్థాయిలో ఉన్న సీనియర్ నాయకులను పరిశీలకులుగా నియమించుకుని గ్రామ కమిటీల నియామకం చేపట్టాలి. టాస్క్‌ఫోర్స్‌లాగా పనిచేసి పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించాలి. మండల స్థాయిలో 22 అనుబంధ విభాగాలు ఉంటాయి, ప్రతి గ్రామం, ప్రతి పంచాయతీ నుంచి మండల స్థాయి కమిటీలలో ప్రాతినిధ్యం ఉండాలి.

గ్రామస్దాయిలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం ప్రతి గడపకూ వెళ్ళాలి. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సమన్వయం ఉంటుంది. గ్రామమంతా ప్రజల్లో చైతన్యం వచ్చేలా మన కార్యక్రమం ఉండాలి. ఆగష్టు నెలాఖరికల్లా గ్రామ కమిటీల నియామకాలు పూర్తవ్వాలని జగన్ గారు చెప్పారు. కాబట్టి మనం దీనిపై సీరియస్‌గా దృష్టిపెడదాం. అంకితభావంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళాలి, పార్టీ నియమావళికి లోబడి పార్టీ నిర్మాణంలో కష్టపడి పనిచేసేవారిని గుర్తించి తగిన విధంగా పదవులు ఇవ్వడం జరుగుతుంది. నియోజకవర్గ ఇంఛార్జ్ బలోపేతం అయినప్పుడే పార్టీ బలపడుతుంది. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి తర్వాత నియోజకవర్గ స్థాయిలో వేలాదిమంది వైయస్ఆర్‌సీపీ సైన్యం సిద్దమవుతారు. అప్పుడు ఏ చిన్న కార్యక్రమం చేపట్టినా వేలాదిమందితో మన గొంతు వినిపించినవారు అవుతాం. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఇచ్చే సమాచారం ప్రతి ఒక్కరికీ చేరాలి, సాంకేతికతపై అవగాహన ఉన్న ఉత్సాహవంతులైన యువతీ యువకులను వినియోగించుకుని మన నెట్‌వర్క్ పెంచుకుందాం. డేటా బిల్డింగ్, ప్రొఫైలింగ్ చేయగలిగితే లక్షలాదిమందికి మన సందేశం, సమాచారం క్షణాల్లో చేరుకుంటుంది. బూత్ లెవల్ ఏజెంట్ల నియామకంపై కూడా దృష్టిపెట్టాలి. పరిశీలకులు దీనిపై దృష్టిపెట్టాలి.

కూటమి ప్రభుత్వ తప్పుడు కేసులకు ఎవరూ ఆందోళన చెందవద్దు, పార్టీ అండగా ఉంటుంది. అత్యంత కీలకమైన దశలో ఉన్నాం, మనం కమిటీలను పటిష్టంగా నియమించుకుంటే నియోజకవర్గంలో మన పార్టీ అంత బలపడుతుంది. మనమంతా సమిష్టిగా, సమన్వయంతో పార్టీ నిర్మాణం కోసం పనిచేసి మన నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని, మన వైయస్ఆర్‌సీపీ ని అధికారంలోకి తీసుకువద్దాం.

# కూటమి ప్రభుత్వంతోనే సమస్యలు పరిష్కారం





- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం
- ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 27.** కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. ఆదివారం ముంచంగిపుట్టు మండలంలో గల సుజనకోట పంచాయతీ కేంద్రంలో "సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ గ్రామస్థుల సమస్యలను తెలుసుకున్నారు. సి.సి రోడ్డు, ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డు వంటి సమస్యలు ప్రధానంగా దొన్ను దొర దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, సమస్యల పరిష్కరించాలనే ఉద్దేశంతోనే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలు వ్యక్తిగతంగా, సామాజికంగా ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. గ్రామాలలో గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా సిసి రోడ్లు, రహదారి నిర్మాణం, డ్రైనేజీ ఏర్పాటు జరగలేదన్నారు. అందుకే ఈరోజు కూటమి ప్రభుత్వ నేతలు ఇంటింటికి వెళ్తుంటే తమ గ్రామంలో పేరుకుపోయిన సమస్యలపై ఏకరవు పెడుతు న్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే చేసిన మంచి పనిని ప్రజలే అభినందిస్తున్నారని, ప్రజలు తెలిపిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గడ్డంగి రామమూర్తి, మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, మండల మాజీ అధ్యక్షులు కిల్లో బలరాం, క్లస్టర్ ఇన్చార్జిలు బి. రామారావు, మజ్జి చిన్నబాబు, యూనిట్ ఇంచార్జిలు సింహాచలం, కొండసీమ వనుగు రామకృష్ణ, బూత్ ఇంచార్జి చెట్టి నవీన్ కుమార్, పార్లమెంట్ ఐటిడిపి కో ఆర్డినేటర్ సత్తిబాబు, అరకు అసెంబ్లీ కో ఆర్డినేటర్ బాలు దొర సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# 25 వ సచివాలయం సాక్షిగా బహుళ అంతస్తు భవన నిర్మాణం



**తూతు మంత్రంగా కూలగొట్టి మమ అనిపించిన ప్లానింగ్ సిబ్బంది**

**నిర్మాణంలో అధికారులు అనుభవజ్ఞులైన కొందరు పత్రికా ప్రతినిధుల సలహాలు సహకారం పుష్కలంగా,,**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 27:** జీవీఎంసీ జోన్ 2 పరిధి పదో వార్డ్ సచివాలయం నెంబర్ 25 సాక్షిగా అనధికార అదనపు అంతస్తు భవన నిర్మాణం చేపడుతున్నా అధికారులలో ఎటువంటి చలనం లేదు. నిర్మాణ సమయంలోనే అనధికార నిర్మాణాన్ని కొంతమేర నిర్మిస్తున్న స్లాబ్ పై తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి మమ అనిపించారు. సచివాలయం కి అనుకుని నిర్మాణం జరుగుతున్న అనధికార నిర్మాణం చేపడుతున్నా అధికారులు మొదటిలోనే నిర్మాణ పనులు అడ్డుకొని చర్యలు తీసుకోకుండా భవన నిర్మాణం దాదాపు పూర్తి కావస్తున్న తరుణంలో వచ్చిన ఫిర్యాదులపై కొంతమేర చర్యలు చేపట్టి స్లాబ్ కు రంధ్రం చేసి పునర్ నిర్మించుకునే విధంగా చర్యలు చేపట్టడం అధికార చర్యలకు ప్రజలు విస్తూ పోతున్నారు.

నిర్మాణ సమయంలోనే నిర్మాణాలపై చర్యలు తీసుకున్నట్లయితే నిర్మాణదారునికి నష్టం ఉండదు నిర్మాణం పూర్తయిన తర్వాత అధికారులు చర్యలు చేపట్టడం వల్ల నిర్మాణదారునికి నష్టం వాటిలే అవకాశం ఉంది అలాంటి వాటిని కప్పిపుచ్చుకునేందుకు అధికారులు నిర్మాణదారునికి కొమ్ముకాస్తున్నారు.

ఇదిలా ఉండగా అంతస్తు నిర్మాణాలు చేపడుతున్న వారిపై అధికారులు స్టాప్ వర్క్ ఆర్డర్ ఇస్తున్న నిర్మాణదారున్ని పై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు నోటీసులు ఇచ్చాము అంటూ చేతులు దులుపుకుంటున్నారు.

సచివాలయ సిబ్బంది బదిలీలు వీరికి కొంత కలిసి వచ్చాయి. అధికారులు నిర్మాణదారిపై చర్యలు తీసుకోకపోవడం జాప్యం చేయడంతో ఇదే సమయంలో నిర్మాణానికి సంబంధించిన ఎటువంటి అడ్డంకులు రాకుండా ముందస్తుగా కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకొంటున్నారు. ఈ విషయంలో అధికారులు కొందరు పత్రికా ప్రతినిధుల సలహాలు సహకారాలు కూడా పుష్కలంగా ఉన్నాయన్న దానికి ఈమధ్య జరిగిన కొన్ని సంఘటనలే సాక్ష్యం. ఇప్పటికైనా అధికారులు నిర్మాణ దారిని పై చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని ఇలాంటి సంఘటనలో పున్నారావృతం కాకుండా అనధికార నిర్మాణాలు అని తెలిసిన వెంటనే వాటిపై చర్యలు చేపట్టి నిర్మాణదారునికి అటు ప్రభుత్వ వ్యయానికి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్య మరియు ఉపాధి బాలికల సాధికారతతో పునర్జీవం.

**వాసవ్య మహిళా మండలి డైరెక్టర్ సునీత రాణి.**

**చింతపల్లిపెన్ పవర్ జూలై 27:**–విద్య ఉపాధి తోనే బాలికల సాధికారతకు పునర్జీవం వస్తుందని వాసవ్య మహిళా మండలి ప్రోగ్రాం డైరెక్టర్ సునీత అన్నారు. ఆదివారం మండలంలోని తమ్మింగుల పంచాయితీ పరిధిలోని వర్తనపాడు కిమిలిసింగి మరియు తమ్మింగుల గ్రామాలలో తల్లిదండ్రులతో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలే బాల్యవివాహాల నివారణ చేయడంతో పాటు, విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ హార్దిక స్వాలంబన బలోపేతం చేసుకోవడానికి ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు. అలాగే తల్లిదండ్రులకు బిడ్డల పట్ల, వారి భవిష్యత్తును మెరుగుపరచడం ద్వారా విద్య ఉపాధి రంగాలలో బాలికలు ఉన్నత సాధికారత సాధిస్తారని తెలిపారు. బాలికల భవిష్యత్తు ను మెరుగుపరచడమే వాసవ్య మహిళా మండలి ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి .సుబ్బారావు, కౌన్సిలర్లు సంగీత, సంధ్య, కోఆర్డినేటర్లు అలేఖ్య ,మంగ కుమారి, సన్యాసమ్మ, మంగ ,పంతులమ్మ , స్వప్న పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ సింధరి మల్లేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.




# వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అబ్దుల్ కలాం వర్ధంతి



**తాడేపల్లి: పెన్ పవర్** వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ నేతలు నివాళులర్పించారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి సహా పలువురు పార్టీ నేతలు హాజరయ్యారు.

ఏపీజే అబ్దుల్ కలాంకు వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. "క్షిపణి శాస్త్రవేత్త, దార్శనికుడు, నిజమైన దేశభక్తుడు ఏపిజే అబ్దుల్ కలాం. ఆయన మాటలు దేశ యువతకు స్ఫూర్తిదాయకం. దేశ పటిష్టత, అభివృద్ధి కోసం అబ్దుల్ కలాం ఎంతో కృషి చేశారు. ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నా" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.